నిండు జీవితానికి రెండు చుక్కలు

కూకట్‌పల్లి నియోజకవర్గం జంట సర్కిళ్ల పరిధిలో ఆదివారం పలు ప్రాంతాల్లో పల్స్ పోలియో చుక్కలు వేశారు. తల్లిదండ్రులు 5 సంవత్సరాల తమ చిన్నారులకు పోలియో చుక్కలు వేయించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల వద్ద, కాలనీ కమ్యూనిటీహాళ్లు, వివిధ కూడళ్లు, బస్‌స్టాప్‌లు, రైల్వే స్టేషన్‌ల వద్ద,మొబైల్ టీమ్స్ ద్వారా పోలియో చుక్కల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ,పలువురు కార్పొరేటర్లు, పలు పార్టీల నాయకులు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

– కూకట్‌పల్లి జోన్ బృందం


వివేకానందనగర్ డివిజన్‌లో పోలియో చుక్కలు వేస్తున్న శేరిలిగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, కార్పొరేటర్ మాధవరం రోజాదేవి


ఓల్డ్ బోయినపల్లిలో.. కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్


జనతానగర్‌లోని పీహెచ్‌సీలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,కార్పొరేటర్ శిరీష


పర్వత్‌నగర్ ప్రభుత్వ పాఠశాలలో.. కార్పొరేటర్ సబిహా బేగం


శ్రీవివేకానందనగర్ కమ్యూనిటీహాల్‌లో.. జిల్లా బీజేపీ సెక్రటరీ పుల్లిగొల్ల శ్రీనివాస్‌యాదవ్


హెచ్‌పీ రోడ్డులో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న కాంగ్రెస్ నేత తూము ఎల్లారావు


బాలాజీ నగర్ బస్తీ దవాఖానాలో పోలియో చుక్కలు వేస్తున్న సత్యం శ్రీరంగం


మోతీనగర్ కమ్యూనిటీహాల్‌లో.. ఎంసీహెచ్‌ఎస్ మాజీ అధ్యక్షుడు అంజిరెడ్డి



కూకట్‌పల్లి నియోజకవర్గంలో చిన్నారులకు పోలియో చుక్కల వేస్తున్న కాంగ్రెస్ నేతలు సత్యం శ్రీరంగం, వెంకటేశ్వరరావు, బండి రమేష్


వివేకానందనగర్ డివిజన్‌లో.. కాంగ్రెస్ నేత ఏకాంత్ గౌడ్, విద్యాకల్పన

చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాం


కాంగ్రెస్‌లో చేరిన ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని పలువురితో జగదీశ్వర్ గౌడ్, మారెళ్ల శ్రీనివాసరావు

ఆల్విన్‌కాలనీ: రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని శేరిలిగంపల్లి నుంచి భారీ మెజార్టీని అందించటం ఖాయమని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి వి. జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని జయశంకర్ నగర్, మహంకాళినగర్, శంషీగూడ కేటీఆర్ కాలనీల నుంచి సుమారు 400 మందికి పైగా కార్యకర్తలు, నాయకులు, మహిళలు పట్వారీ శశిధర్ నేతృత్వంలో, డివిజన్ అధ్యక్షుడు మారెళ్ల శ్రీనివాస్, నాయకులు నల్ల సంజీవరెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

◆ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల ఆశీర్వాదం ఈసారి బలంగా ఉందన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని అన్నారు. పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో నగరంలో ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అన్ని డివిజన్‌లలో అభివృద్ధి చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ఎంపీగా గెలిపించుకుంటే మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కృష్ణ ముదిరాజ్, వీరేందర్‌గౌడ్, ప్రభాకర్‌రెడ్డి, సాంబశివరావు, సంగారెడ్డి, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

రాయదుర్గం: మారిన జీవనశైలిలో పర్యావరణ మార్పులతో అనేక వ్యాధులు సంభవిస్తున్నాయని ప్రముఖ వైద్యులు సద్గురు, విశ్వనాథ్‌లు సూచించారు. ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ రామస్వామియాదవ్ ఆధ్వర్యంలో కొండాపూర్ డివిజన్ అంజయ్యనగర్‌లోని శారదా హైస్కూల్‌లో హోలిస్టిక్ ఆస్పత్రి పర్యవేక్షణలో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులకు ఎత్తు, బరువు, రక్తపోటు, షుగర్, పల్స్, నేత్ర పరీక్షలు, ఈసీజీ మొదలగు పరీక్షలను నిర్వహించారు.అనంతరం వైద్యులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ నిత్యం వ్యాయామం, మెడిటేషన్, యోగా, ధ్యానం, నడక కనీసం 40 నిమిషాలు చేయాలన్నారు. ప్రతి నిత్యం తాజా ఆకుకూరలు, సీజనల్ పండ్లు, పాలు, పాల ఉత్పత్తులు, చేపలు, గుడ్లు పౌష్టికాహారం, డ్రైఫ్రూట్స్ వంటివి తీసుకోవాలన్నారు. అనారోగ్యంగా ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించి వారి సూచనలు విధిగా పాటించాలన్నారు. స్కూల్ కరస్పాండెంట్ బందా నరేంద్రబాబు, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు పాలం శ్రీను, ఆస్పత్రి ప్రతినిధి శివ వైద్యబృందం, స్థానికులు పాల్గొన్నారు.

దుమ్ము లేచిపోద్ది..!

ఇక్కడింతే అంటున్న స్థానికులు

- భవన నిర్మాణాలతో ఐడీఎల్ చెరువు కట్టపై పేరుకుపోతున్న దుమ్ము, ధూళి
- వాకింగ్ ట్రాక్‌ను శుభ్రపరచపోకవడంతో ఇబ్బందులు పడుతున్న వాకర్స్
- ఇటుగా వాహనాలు వెళ్తే పెద్ద ఎత్తున దుమ్ము లేస్తోందంటున్న స్థానికులు


ఐడీఎల్ చెరువు వద్ద దుమ్ము లేస్తున్న దృశ్యం

మూసాపేట: కూకట్‌పల్లి ఐడీఎల్ చెరువు కట్టపై ప్రతి రోజు ఉదయం వందలాది మంది వాకింగ్, జాగింగ్ చేస్తూ కనిపించేవారు. వాకర్స్ కోసం ప్రత్యేకంగా వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేశారు. కానీ ప్రస్తుతం వాకర్స్ ఐడీఎల్ చెరువు అంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. ఇటువైపు రాకుండా వేరే ప్రాంతాలకు దూరమైనా వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. కారణం ఇక్కడ పెద్ద పెద్ద కంపెనీలు, బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపట్టడంతో ఎప్పుడూ దుమ్ము లేస్తూ వాకర్స్‌కు ఇబ్బందులు కలిగేవి. రోడ్డుపై ఏ చిన్న వాహనం వెళ్లినా దుమ్ము, ధూళి ఎగసి పడుతోంది. ఒకానొక సందర్భంలో ఎదురుగా వచ్చే వాహనాలు కూడా కనిపించని పరిస్థితి నెలకొంది.

◆ **వాకింగ్ ట్రాక్‌పై దుమ్ము, ధూళి..**

దీంతో చెరువు కట్టపై ఉన్న చెట్లపై.. వాకింగ్ ట్రాక్‌పై దుమ్ము, ధూళి పేరుకుపోతుంది. వాకింగ్ ట్రాక్‌ను శుభ్రపరచాల్సిన పారిశుద్ధ్య కార్మికులు పట్టించుకోవడం లేదు. ఎప్పుడో ఒకసారి శుభ్రపరుస్తున్నారు. దుమ్ము ధూళితో దుర్గంధంగా ఉండటంతో వాకర్స్ రావడం మానేస్తున్నారు. వాకింగ్ ట్రాక్ పక్కనే చెత్తాచెదారంతో కూడిన కుప్పలు కనిపిస్తున్నాయి.

◆ **రాత్రులు మందుబాబులకు అడ్డా..**

రాత్రి వేళల్లో మందుబాబులో సిటింగ్‌లు వేసి మద్యం బాటిళ్లను కూడా అక్కడ పడవేస్తున్నారు. ప్రేమికులు, స్నేహితులు పుట్టిన రోజు వేడుకలు చేసుకొని కేక్ బాక్సులు,వాటర్ బాటిళ్లు అక్కడే వదిలేస్తున్నారు. పోలీసులు రాత్రి సమయంలో నిఘా ఏర్పాటు చేసి మందుబాబులు రాకుండా చూడాలని కోరుతున్నారు.

◆ **ఐడీఎల్ ప్రాంతంలో కరువైన పచ్చదనం..**

ఐడీఎల్ చెరువు వాకింగ్ ట్రాక్ చుట్టూ పూలమొక్కలు ఏర్పాటు చేసి ఆహ్లాదకరంగా మార్చారు. కానీ కొన్ని రోజులకే మొక్కలు ఎండిపోయి మోడుబారాయి. పక్కనే ఐడీఎల్ చెరువు ఉన్నా నిర్వహణ లోపంతో చెట్లకు నీరు లేక ఎండిపోతున్నాయి. చెరువులోని నీటిని ట్యాంకర్ల ద్వారా నింపి దూర ప్రాంతంలో ఉన్న మొక్కలకు తీసుకెళ్తున్నారే గానీ కట్టపై ఉన్న మొక్కలకు మాత్రం నీరు పోయటం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువు కట్టపై దుమ్ము, ధూళి లేకుండా.. చెట్ల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని వాకర్స్, స్థానికులు కోరుతున్నారు.


పిచ్చిమొక్కలతో అపరిశుభ్రంగా ఉన్న వాకింగ్ ట్రాక్

ప్రజాప్రతినిధులు స్పందించాలి



కొన్నేళ్లుగా ఐడీఎల్ చెరువు కట్టపై వాకింగ్, జాగింగ్ చేస్తున్నాం. ఈ దుము, ధూళితో ఇటువైపు రాలేకపోతున్నాం. దుమ్మూ, ధూళి పైకి లేవడంతో ఊపిరితిత్తుల్లో సమస్య వచ్చే అవకాశం ఉంది. దీంతో ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయి. దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించాలి.

– మల్లికార్జున్, వాకర్

ఘనంగా మహిళా దినోత్సవం


మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న, సంఘ సభ్యులు, బ్రాహ్మణ మహిళా ప్రముఖులు

భాగ్యనగర్‌కాలనీ: నిజాంపేట కామాక్షి బ్రాహ్మణ మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఆదివారం నిజాంపేట రోడ్డులోని సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ వేడుకల్లో వైష్ణవి క్యాటరర్స్ అధినేత వైష్ణవి ప్రసాద్, ప్రముఖ బ్యాడ్మింటన్ ప్లేయర్ గురజాడ విద్య, ప్రముఖ వైద్యులు డాక్టర్ వంగల సీతాలక్ష్మీ, డాక్టర్ మాధురి, ఆధ్యాత్మిక వేత్త సన్నిధానం లక్ష్మీ, సామాజికవేత్త నడింపల్లి యమునాపాఠక్, ఆశాజ్యోతి, అధ్యక్షురాలు మల్యాల రమణి, పారిశ్రామికవేత్త రాధాకృష్ణ మూర్తిలు అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైష్ణవీప్రసాద్ మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా చైతన్యవంతులు కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఎన్నో రంగాల్లో మహిళలు తమ శక్తి సామర్థ్యాలు చాటుతూ స్ఫూర్తిగా నిలుస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో ప్రావీణ్యత చాటుతున్న మహిళలను ఘనంగా సన్మానించారు. అనంతరం పలు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలైన మహిళలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కామాక్షి బ్రాహ్మణ సంఘం ప్రతినిదులు శంకర్, నర్సింహారావు, సుధాకర్, కరుణాకర్, భువనేశ్వరి, కళ్యాణి, జయలక్ష్మీ, తెన్నేటి రమణ, పీఆర్‌కే మూర్తి, విజయలక్ష్మీ, భాగ్యలక్ష్మీ, పద్మ, రమాదేవి, విజయ్‌కుమార్, జ్యోతి, లలిత, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ


చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిదిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులకు ఆదివారం బాధిత కుటుంబ సభ్యులకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 12 లక్షల 47 వేల రూపాయల చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో వివేకానందనగర్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి, మాధవరం రంగారావు, నాయకులు పెద్ద భాస్కర్‌రావు, దొడ్ల రామకృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని పీవీకి భారతరత్న దక్కడం సంతోషం

ఎమ్మెల్సీ సురభి వాణిదేవి

మూసాపేట: అపూర్వమైన, విశిష్టతమైన వ్యక్తి దివంగత మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు భారతరత్న దక్కడం సంతోషంగా ఉందని ఎమ్మెల్సీ సురభి వాణిదేవి అన్నారు. ఆదివారం మూసాపేటలోని పటేదర్ భవనంలో బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన పలువురు మహిలలను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ సురభి వాణిదేవి హాజరై ప్రసంగించారు. పీవీ నరసింహారావును మరిచిపోతున్నారు అనుకున్న సమయంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పీవీఆర్ శతజయంతి ఉత్సవాలు నిర్వహించారని గుర్తుచేశారు. ఖండాంతరాల్లో పీవీ నరసింహారావు విగ్రహాలు ఏర్పాటు చేసింది కూడా అప్పటి బీఆర్‌ఎస్ ప్రభుత్వమే అని గుర్తు చేసుకున్నారు. ఎవరు చెప్పినా విని.. ఎవరినీ నొప్పించకుండా.. వసిగించుకోకుండా తన పని తాను చేసుకునే వ్యక్తి అని అన్నారు. భారతదేశం అంటే సంస్కృతి, సంప్రదాయాల్లో ఎన్నో దేశాలకు మార్గదర్శకమని అన్నారు. మహిళలు ఆకాశంలో సగమైన అవకాశాలు అంతంత మాత్రమే అని పేర్కొన్నారు. ఒకప్పుడు వంటిల్లుకే పరిమితమైన మహిళలు ప్రసుత్తం అన్ని రంగాల్లో ముందుకు వెళుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వెల్లాల రామ్మోహన్, మహిళ సంఘం అధ్యక్షురాలు విజయలక్ష్మి, పంచగంగేశ్వర్, ఎస్వీ శాస్త్రి , ఎంఎస్‌ఆర్ కృష్ణ, శ్రీనివాస్, హేమలత, శ్రీదేవి, కావేరి తదితరులు పాల్గొన్నారు.


ప్రపంచ మహిళా దినోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సీ సురభి వాణిదేవి, బ్రాహ్మణ సేవా సమాఖ్య నిర్వాహకులు

8న మహా శివరాత్రి ఉత్సవాలు

మోతీనగర్: పాండురంగానగర్‌లో వేంచేసియున్న ప్రసన్న వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 8న మహా శివరాత్రి మహోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి జీఏకే కృష్ణ, చైర్మన్ వీఎస్‌వీ సత్యనారాయణలో ఓ ప్రకటనలో తెలిపారు. పార్వతీ రామలింగేశ్వరస్వామివారికి విశేష పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు. ఉదయం 4.30గంటలకు మహాన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం, 6.30గంటల నుంచి రుద్రాభిషేకాలు, పూజలు జరుగుతాయని పేర్కొన్నారు. రాత్రి 9 గంటలకు స్వామివారి కల్యాణోత్సవం, రాత్రి 11.30 గంటలకు లింగోద్భవ కాలంలో ఏకవార రుద్రాభిషేకం ఉంటుందన్నారు.

పర్వత్‌నగర్ రామలింగేశ్వస్వామి దేవస్థానంలో...

పర్వత్‌నగర్ పర్వతవర్ధిని సమేత రామలింగేశ్వస్వామి దేవస్థానంలో 8వ తేదీ మహా శివరాత్రి సందర్భంగా ఉదయం 4గంటల నుంచి శివాభిషేకాలు జరుగునని నిర్వాహకులు పేర్కొన్నారు. భక్తులకు సంప్రదాయ వస్త్రాలతో గర్భాలయ ప్రవేశం ఉంటుందని తెలిపారు. వివాహ సంబంధిత దోషాలు, అన్యోన్య దాంపత్యం కోసం, ఆపమృత్యు దోష నివారణకు రాత్రి 9గంటలకు మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషకేం, 12గంటలకు భస్మాభిషేకం, విశేష అలంకరణ, హారతి, తీర్థ ప్రసాద వితరణ జరుగునని తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు అవినాష్ శర్మ ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు.

జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా ఆవుల రవీందర్‌రెడ్డి



బాలానగర్: జీహెచ్‌ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా తనకు అవకాశం కల్పించిన మాజీ మంత్రి కేటీఆర్, స్థానిక ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, తనకు మద్దతు తెలిపిన కార్పొరేటర్లకు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు.

భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

కుత్బుల్లాపూర్: అభివృద్ధిని చూసి ప్రజలు తనను మరోసారి గెలిపించారని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. జీడిమెట్ల డివిజన్ గాయత్రినగర్ కాలనీలో రూ.36లక్షలతో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు ఎమ్మెల్యే, కార్పొరేటర్ తారాచంద్రారెడ్డి వేర్వేరుగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వివేకానంద్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో కాలనీల్లో మౌళిక వసతులు కల్పనకు అధిక నిధులు వెచ్చిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్‌గౌడ్, నరేందర్‌రెడ్డి, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ఎల్లాగౌడ్, శ్రీదేవిరెడ్డి, గాయత్రి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సుమేర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

అల్లాపూర్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మొయినుద్దీన్


మొయినుద్దీన్‌కు నియామకపత్రాన్ని అందజేస్తున్న బండి రమేష్

మోతీనగర్: కాంగ్రెస్ పార్టీ అల్లాపూర్ డివిజన్ అధ్యక్షుడుగా మొహమ్మద్ మొయినుద్దీన్‌ను ఆదివారం కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండి రమేష్ నియమించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. డివిజన్‌లోని ప్రతి ఒక్కరిని, నాయకులను కార్యకర్తలను కలుపుకొని పోవాలన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కష్టపడి అభ్యర్థి గెలుపున కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీ–బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింహారావు, తూము సంతోష్, సుంకన్న, పులి శివకుమార్ గౌడ్, లక్ష్మయ్య, కనకయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్ల పంపిణీ

హఫీజ్‌పేట్: లయన్స్ క్లబ్ హైదరాబాద్, హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 4 కుటుంబాలకు ఆదివారం కుట్టు మిషన్లను హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. స్వయం ఉపాధి కల్పించడంలో భాగంగా లయన్స్ క్లబ్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. క్లబ్ ద్వారా ఇప్పటి వరకు ఎన్నో కుటుంబాలకు కుట్టు మిషన్లను అందించామన్నారు. భవిష్యత్తుల్లో క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నామన్నారు. క్లబ్ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డి, చంద్రశేఖర్, సాయి, మహేష్ తదితరులున్నారు.

ఒకే డిగ్రీ రెండేళ్లు ఇక్కడ.. రెండేళ్లు అక్కడ

హ్యారిబర్గ్ యూనివర్సిటీ అధికారులతో సనమావేశం


యూఎస్ హ్యారిబర్గ్ యూనివర్సిటీ అధికారులతో జేఎన్‌టీయూ విసి కట్టా నరసింహా రెడ్డి, తదితరులు

బాలానగర్: రాబోయే విద్యా సంవత్సరంలో అమెరికాలోని పెన్ స్టేట్ హ్యారిబర్గ్ యూనివర్సిటీలో చదువుకునే విధంగా అక్కడి యూనివర్సిటీ అధికారులతో జేఎన్‌టీయూలో వైస్‌చాన్సలర్ కట్టా నరసింహారెడ్డి ఆదివారం సమావేశమయ్యారు. యూఎస్ హ్యారిబర్గ్ యూనివర్సిటీ నుంచి వచ్చిన పలువురు అధికారులు ఒమిడ్ అన్సారీ, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్, టాడ్ క్లార్క్, డైరెక్టర్ స్టూడెంట్ సర్వీసెస్, జేఎన్‌టీయూ యూనివర్సిటీలోని పలు సౌకర్యాలు పరిశీలన చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా వీసీ కట్టా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. రాబోయే విద్యా సంవత్సరానికి అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సును జేఎన్‌టీయూలో రెండు సంవత్సరాల, రెండు సంవత్సరాల యూఎస్ హ్యారిబర్గ్ యూనివర్సిటీలోనూ, అదే విధంగా పోస్ట్ గ్రాడ్యుగేషన్ ఒక సంవత్సరం జేఎన్‌టీయూలో, మరో సంవత్సరం యూఎస్ హ్యారిబర్గ్ యూనివర్సిటీలో విద్యార్థులు చదువుకునే విధంగా చర్చించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో రెక్టార్ కె. విజయకుమార్ రెడ్డి, డైరెక్టర్ డా. తార కళ్యాణి, డైరెక్టర్ డా. రజని, డా. లక్ష్మణ్‌రావు, అల్మని డైరెక్టర్ డా. సురేష్ కుమార్, ఎల్లంకి యూనివర్సిటీ చైర్మన్ సదాశివ రెడ్డి, పలువురు యుఎస్ యూనివర్సిటీ అధికారులు పాల్గొన్నారు.